



కలెక్టర్‌గా హిమాన్షు శుక్లా

ఆనంద్ అనంతపురం బదిలీ

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి కలెక్టర్ ఒ.ఆనంద్ బదిలీ అయ్యారు. కొత్త కలెక్టర్‌గా ఐఅండ్‌పిఆర్ డైరెక్టర్, జాయింట్ సెక్రెటరీ హిమాన్షు శుక్లాను నెల్లూరు కలెక్టర్‌గా బదిలీ చేశారు. 2014 జులై 4న ఆనంద్ కలెక్టర్‌గా నెల్లూరు వచ్చారు. ఇక్కడికి వస్తున్న నూతన కలెక్టర్ హిమాన్షు శుక్లా 2013 ఐఎఎస్ బ్యాచ్‌కు చెందిన వారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఆయన అతి చెన్నవయస్సులోనే ఐఎఎస్ సాధించారు. రాష్ట్రంలో అనేక చోట్ల పనిచేశారు. అసిస్టెంట్ కలెక్టర్‌గా విశాఖపట్నంలో ట్రైనింగ్ అయ్యారు. తిరుపతి సబ్ కలెక్టర్‌గా, జెసిగా గుంటూరు తోపాటు అనేక చోట్ల పనిచేశారు.



హిమాన్షు శుక్లా

పాలకులవి కల్లబొల్లి కబుర్లేనా..!


- ఏరుదాటే వరకు ఓడ మల్లన్న...ఏరు దాటాకా..
- పదేళ్ల నుంచి ఉద్యోగాలు, ఉపాధి కరువు
- 33 వేల ఎకరాలు తీసుకున్నా...మూడు వేల ఉద్యోగాలు రాలేదు
- కరేడులో కల్లబొల్లి మాటలేనా..?

"ఏరుదాటే వరకు ఓడ మల్లన్న... ఏరుదాటాక బోడి మలన్న" అన్న సామెతగా ఉంది భూ నిర్వాసితుల పరిస్థితి...ఒకప్పుడు కృష్ణపట్నం పోర్టు పరిసర ప్రాంతాల్లో 33 వేల మెగావాల్ట్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల కోసం ఆ ప్రాంతంలో 33 వేల ఎకరాలు భూమి తీసుకున్నారు. ఈ సమయంలో ప్రభుత్వం స్థానికులకు ఉద్యోగం, ఉపాధి కల్పిస్తామని, భూమి కోల్పోయిన వారికి తొలి ప్రాధాన్యత ఇస్తామని అటు కంపెనీలు, ఇటు ప్రభుత్వం హామీ ఇచ్చింది. పదేళ్లు గడిచిపోయాయి.. థర్మల్ ప్రాజెక్టులు వచ్చినట్లే వచ్చి వెళ్లిపోయాయి..ఉద్యోగం లేదు...ఉపాధి లేదు..ఇప్పుడు ఆ బాధ స్థానిక నిర్వాసితుల్లో కనిపిస్తోంది. సిరులు పండే భూములిచ్చి...చేతుల్లో పనుల్లేక...పిల్లలకు ఉద్యోగం, ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారు. గురువారం ఏపి జెన్‌కో ప్రాజెక్టులో ఆగ్రహం బయటపడింది...కరేడులో ప్రస్తుతం కల్లబొల్లి మాటలు చెబుతోన్న పారిశ్రామికవేత్తలు రేపు ఇదే పరిస్థితి పడుతుందో చూడాలి..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు, ఉపాధి దొరుకుతోందనే కారణంగా స్థానికులు నుంచి పెద్ద ఎత్తున భూములు తీసుకుంటున్నారు...అటు తరువాత పరిశ్రమలు కనిపించడం లేదు. ఉపాధి, ఉద్యోగం ఊసే లేకుండా ఉంది. 2004 నుంచి జిల్లాలో పెద్ద ఎత్తున భూసేకరణ జరిగింది. ఐదు సెజ్‌లు వెలశాయి. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, అటు తరువాత ఎన్. చంద్రబాబు నాయుడు నిరుద్యోగులను ఊరించారు.. కృష్ణపట్నం, మేనకూరు, శ్రీసిటి, చిల్లకూరు, రేగడచెలిక, తడ ప్రాంతాల్లో సుమారు 50 వేల ఎకరాలు భూములు తీసుకున్నారు. ఆశించిన స్థాయిలో ఇప్పటి వరకు ప్రాజెక్టులు రాలేదు.కృష్ణపట్నం పోర్టు ఆధారంగా విదేశాల నుంచి బొగ్గు దిగుమతి చేసుకొని అతి తక్కువ ధరలకే విద్యుత్ ఉత్పత్తి అవుతోందని నమ్మబలికారు. కృష్ణపట్నం , చింతవరం, ముత్తుకూరు, టిపి గూడూరు, ప్రాంతాల్లో 33 వేల మెగావాల్ట్ థర్మల్ ప్రాజెక్టు కోసం 33 వేల ఎకరాలు తీసుకున్నారు. తొలి నాళ్లలో సింహపురి, మీనాక్షి, ఏపి జెన్‌కో, ఎన్‌సిసి, వంటి సంస్థలు వచ్చాయి. అటు తరువాత కొన్ని ప్రాంతాలు మూతపడ్డాయి. రైతుల నుంచి తీసుకున్న భూములు పారిశ్రావి ఎకవేత్తలు పరమయ్యాయి.. ఏపి జెన్‌కో సంస్థ ఒక్కటి జరుగుతోంది. కృష్ణపట్నం పోర్టు ఇటీవల కాలంలో ఆశించినస్థాయిలో పనిచేయడం లేదు. సుమారు 15 వేల మంది ఉద్యోగాలు, ఉపాధి కోల్పోయారు. స్థానికులకు ఉద్యోగాల్సిమని చెప్పిన థర్మల్ ప్రాజెక్టుల్లో కనీసం మూడు వేల మందికి అవకాశం రాలేదు. ఒక వేళ వచ్చినా స్వీపర్లు, వాచ్‌మెన్ వంటివి మాత్రమే వచ్చాయి. మిగిలినవన్నీ నైపుణ్యం కలిగిన ఇతర ప్రాంతాల వారికే దక్కాయి..

ఏపి జెన్కోలోనూ ఇదే పరిస్థితి..!

నేలటూరు వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దామోదరం సంజీవయ్య (ఏపీ జెన్కో) థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేసింది. కాలుష్యం వస్తుంది. పంట పొలాలు పోయి ఉద్యోగం, ఉపాధి ఉండదని, సిపిఎం, జెవివి వంటి సంస్థలు అప్పట్లో చెప్పాయి. స్థానికులు ఉపాధి, ఉద్యోగం కల్పిస్తామని ఎవరి మాటలు నమ్మొద్దని అప్పట్లో అధికారులు, ఏపి జెన్‌కో అధికారులు సెలవిచ్చారు. చిన్న చిన్న ఉద్యోగాల్చినా, ఇతర ప్రాంతాల నుంచి నైపుణ్యం కలిగిన వారికే ఇక్కడ అవకాశం ఇస్తున్నారు. థర్మల్ ప్రాజెక్టు నుంచి వచ్చే దుమ్ము, వ్యాధులు, స్థానికులు భరిస్తున్నారు. గత పది సంవత్సరాల నుంచి ఇక్కడ 350 ఉద్యోగాలను ఖాళీగా ఉన్నాయి. దీనిని భర్తీ చేయాలనే డిమాండ్ ఉంది. గురువారం నేలటూరు గ్రామపంచాయతీ ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల నిర్వాసితులు ప్రాజెక్టు ఉన్నతాధికారులను ప్రశ్నించారు. అధికారపార్టీనేతలు, స్థానిక నిర్వాసితులు థర్మల్ కేంద్రాన్ని చుట్టుముట్టారు. ముత్తుకూరు, తోటపల్లి గూడూరు మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలొచ్చారు. తమకు ఎందుకు ఉద్యోగాలివ్వరని, ప్రశ్నించారు. ఒక దశలో ఆగ్రహంతో రగలిపోయిన నిర్వాసితులు ప్రాజెక్టులోకి దూసుకెళ్లారు. ఈ సంఘటన పాలకులు, పారిశ్రామిక వేత్తలు చెప్పే మాటలు నీటి మూటలనే విషయం బయటపడుతోంది....



కరేడుకు ఇది వర్తిస్తోందా...?

ఇండోసోల్ కంపెనీ సోలార్ ప్యానల్ కోసం ఉవల పాడు వద్ద కరేడు గ్రామంలో 8250 ఎకరాలు భూసేకరణకు సిద్ధమవుతోంది. ఇక్కడ స్థానికులు తమ భూములు ఇవ్వమని పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నారు. ప్రభుత్వం, కంపెనీ ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామని మాటల చెబుతున్నారు. జిల్లా వ్యాపితంగా ఇప్పటి వరకు భూములిచ్చిన రైతులు, నిర్వాసితులకు అన్యాయం జరుగుతూనే ఉంది. పదేళ్ల క్రితం ప్రభుత్వం, పారిశ్రామికవేత్తలు చెప్పిన మాటలు పూర్తి చేయలేదు. ఇప్పుడు అదే మాటలు ఇండోసోల్ కంపెనీ, ప్రభుత్వం చెబుతోంది. రేపు ఇక్కడ రైతులకు, నిర్వాసితులకు ఇదే వర్తిస్తుందా అనే భయం స్థానికుల్లో కనిపిస్తోంది..



కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు : డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో ఈ నెల 14న రోడ్డు మార్జిన్ వ్యాపారుల సంఘం జిల్లా ప్రథమ మహాసభ నిర్వహిస్తున్నామని, ఆ మహాసభలకు అధిక సంఖ్యలో రోడ్డు మార్జిన్ వ్యాపారస్తులు హాజరై విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఉదయం సిఐటియు రూరల్ అధ్యక్షులు ఎం.సుధాకర్ ఆధ్వర్యంలో అయ్యప్ప గుడి, వేదయపాలెం, కొండాయపాలెం గేట్ ,ఆర్టీసీ, డైకాస్ రోడ్, శివాజీ నగర్ తదితర ప్రాంతాలల్లో ఈ కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. సిఐటియు రూరల్ అధ్యక్షులు ఎం సుధాకర్ సిఐటియు రూరల్ ఆఫీస్ బేరర్స్ పి నరసింహారెడ్డి షేక్ ఖలీల్ డి లవన్ కుమార్ రూరల్ నాయకులు ఖాజావలి పొట్టమ్మ నజీర్ శాన్వాజ్ సిద్దయ్య ఇగ్బాల్ పాల్గొన్నారు.

మహోన్నతుడు 'సీతారామ్ ఏచూరి'

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్



ఏచూరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రభుత్వాలను ప్రశ్నించిన పేదల ప్రజలపక్షాన నిలిచిన మహోన్నతుడు సీతారామ్ ఏచూరి అని అని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. గురువారం స్థానిక 17వ డివిజన్ ప్రాంతంలోని జక్కావెంకయ్య భవన్‌లో మాజీ సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారం ఏచూరి ప్రథమ వర్థంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మూలం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతారామ్ ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి సమస్యలపై ఉద్యమాలు , పోరాటాలు ఎన్నో చేసి నేటి తరం విద్యార్థి సంఘం నేతలకు మార్గదర్శకులైయ్యారన్నారు. ఎమర్జెన్సీ సమయంలో జెఎన్‌ఈ యూనివర్శిటిలో నిర్బంధాలను ఎదుర్కొని ఎనో ఉద్యమాలకు రూపకల్పన చేశారన్నారు. రాజ్యసభ సభ్యుడిగా నిరంతరం ప్రజా సమస్యలపై తన గళాన్ని రాజ్యసభలో వినిపించారన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా నాయ కులందరి చేత మన్ననలందుకున్నారని కొనియాడారు.అటువంటి నాయకుడి ఆశయ సాధనకు నేటి తరం యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం రూరల్ నాయకులు కట్టా సతీష్ , స్థానిక సిపిఎం కమిటీ కార్యదర్శి నజీర్ , సిఐటియు నాయకులు నగేష్ ,సుధాకర్ ఉన్నారు.

మధ్యాహ్నభోజన పథకం సరుకులను

పాఠశాలల వద్దకు చేర్చాలి

యుటిఎఫ్ డిమాండ్



జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నేతలు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన బియ్యం, ఇతర సామగ్రి, స్కూలుకు సంబంధించిన శానిటరీ మెటీరియల్ అన్నింటిని స్కూల్ పాయింట్‌కు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని యూటిఎఫ్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. గురువారం ఆ సంఘం జిల్లా కమిటీ బృందం జిల్లా అధికార యంత్రాంగాన్ని కలిసి సమస్యను వివరించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు బోధన, బోధనేతర సామగ్రిని గతంలో పాఠశాల వద్దకే చేర్చేవారన్నారు. గడిచిన రెండేళ్ల నుంచి ఆ సామగ్రిని పాఠశాల ప్రధానో పాధ్యాయుడు, లేకపోతే ఉపాధ్యాయుడు తీసుకెళ్ళల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైన రైస్‌ను కాంప్లెక్స్ కేంద్రం నుంచి, క్లస్టర్ కేంద్రం నుంచి శానిటరీ మెటీరియల్స్, మండల విద్యావనరుల కేంద్రం నుంచి బోధన పుస్తకాలు, విద్యార్థుల యూనిఫాం, బూట్లు, టై, ప్రశ్నాపత్రాలు, తీసుకెళ్ళాల్సి వస్తుందన్నారు. ఇది ఎంతో ఖర్చుతో కూడినదే కాకుండా శ్రమతో కూడిన అంశమన్నారు. ఈ సమస్యను అర్థం చేసుకోని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎపియుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.వి.శేషులు, జి.వి.చలపతి శర్మ, ఉపాధ్యాయులు ఉన్నారు.



క్యూ ఆర్ కోడ్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డిఎస్‌పి

హెచ్‌ఐవిపై అప్రమత్తం

ప్రజాశక్తి-కందుకూరు : ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రెవెన్షన్ కంట్రోలు యూనిట్ సహకారంతో మదర్ ల్యాండ్ సొసైటీ స్వచంద సంస్థ వారికి సంబం ధించిన హెచ్.ఐ.వి సమాచారం కలిగిన క్యూ ఆర్ కోడ్ ఉన్న వాల్‌పోస్టర్‌ను గురువారం డిఎస్‌పి సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్ బాబు, ఓ ఆర్ డబ్ల్యు సునీత, లావణ్య పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు :

వృక్షాలను, ప్రకృతిని పరిరక్షించుకోవడం వల్ల మానవజాతి సుభిక్షంగా ఉంటుందని టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి గారు అన్నారు. గురువారం జాతీయ అరణ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వృక్ష రక్షితి రక్షితః అనే సూక్తిని ఆచరించాలన్నారు.కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె హజరత్తయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు కమిషనర్ కె అనూష ఆధ్వర్యం లో సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు గురువారం కోవూరు రోడ్డు ఏరియా, ఎర్రగుంట పాలెం లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అమ్మే హెూల్ సేల్ షాప్ లలో ,తోపుడు బండ్ల వాళ్ళ దగ్గర, హెూటల్స్ లోఉన్న 120 మైక్రాన్ కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్లు ను సీజ్ చేయడం తో పాటు , జరిమానాలు విధించారు. ప్లాస్టిక్ కవర్లు వాడటం వల్ల కలిగే నష్టాలు గురించి షాప్ యజమానులకు వివరించారు.

గ్రామ సభ తీర్మానాలు అమలు చేయాలి

సబ్ కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-కందుకూరు +ఇండోసోల్‌కు మా భూములు ఇవ్వం, మా గ్రామాన్ని ఖాళీ చేయం అని కరేడు, ఉప్పరపాలెం గ్రామ దళితులు గురువారం కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీకి వినతిపత్రం అందజేశారు. దళిత కాలనీవాసులు, మహిళలు ఈ సందర్భంగా తమ గోడును సబ్ కలెక్టర్‌కు తెలిపారు. 2025 మార్చి 25న జిఒ నెం.43 ద్వారా తమ కరేడు పంచాయతీలో 8,348 ఎకరాల భూములను, ఎండోసోల్ కంపెనీకి కట్టబెట్టేందుకు జూన్ 21న నోటిఫికేషన్ జారీ చేశారన్నారు. ఉప్పరపాలెం దళిత కాలనీ, రామకృష్ణాపురం పొట్టేనుగుంట గిరిజన సంఘాలను ఖాళీ చేయాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. దానిని తామంతా వ్యతిరేకిస్తున్నామ న్నారు. తమ భూములు, ఇళ్లు.. ఇండోసోల్‌కు ఇచ్చేది లేదని 2025 జులై 4 న జరిగిన గ్రామ సభ ఏకగ్రీవ తీర్మానం చేసిందన్నారు. దీనికి వ్యతిరేకంగా కరేడు పంచాయితీ కార్యదర్శి తమ సచివాలయ సిబ్బందితో తమ మూడు గ్రామాల్లోకి వచ్చి ఇంటింటి సర్వే చేయడం,కొలతలు అకౌంట్ నంబర్ వివరాలతో పాటు సంతకాలు తీసుకోవడం చేస్తున్నారన్నారు. "ఇండోసోల్‌కు ఇళ్లు ఇవ్వకపోతే బలవంతంగా తీసుకుంటారని, ఇళ్లు కూలదోస్తామని.. ఇవ్వని వారిపై పోలీస్ కేసులు పెడతారని బెదరిస్తున్నారని తెలిపారు. తమ గ్రామాలకు చెందిన చాలా మంది విద్య, ఉద్యోగాల నిమిత్తం ఇతర ప్రాంతాల్లో ఉంటున్నారని, తాము లేని సమయంలో తల్లిదండ్రులను బయపెట్టి బలవంతంగా సర్వే చేస్తున్నారని సబ్ కలెక్టర్‌కు విన్నవించారు.ఈ సందర్భంగా తమ డిమాండ్లను సబ్ కలెక్టర్‌కు వివరించారు.మా గ్రామంలోని 30యాక్ట్ ను, రైతులు ప్రజలపై, మాకు మద్దతు తెలిపిన ప్రజా సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసివారిలో ఉప్పరపాలెం గ్రామస్తులు గంజి చిన కోటేశ్వరరావు, గంజి ప్రసాద్, గంజి అభిషేక్, గంజి శ్రీను, కొట్టే మాలకొండయ్య, గంజి రమణమ్మ, పిచ్చమ్మ, తోపాటు ప్రజా సంఘాల నాయకులు జీవీబీ కుమార్, జి వెంకటేశ్వర్లు, వీసం. విజయ్,సిఎస్ సాగర్, ఆర్ మోహన్,కే నాంచార్లు, ఎం సుభాను ఉన్నారు. ఉప్పరపాలెం దళితులకు, కరేడు రామకష్ణాపురం గిరిజనులు కత్తి కొండయ్య, యేసు రాణి, సురేంద్ర, శిరీష,అర్చన సంఘీభావం తెలిపారు.



సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

డిగ్రీ ఫలితాల్లో వివేకా విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు : ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ మొదటి సంవత్సరము రెండో సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కందుకూరు శ్రీ వివేకా డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని విద్యాసంస్థల ఛైర్మన్ వున్నం భాస్కరావు తెలిపారు. బి.సి.ఎ విభాగంలో ప్రథమ స్థానం టి.విక్టరీ 92శాతం, ద్వితీయ స్థానం వై.సుదీక్ష 90శాతం తతీయ స్థానం జి.ఎఫ్సిబా 85శాతం ,బీకాం విభాగమునందు ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి వి.వి.ఎస్ మహిత 91శాతం ,ద్వితీయ స్థానం డి. మహాగంగ 82శాతం, తతీయ స్థానం జి.పూజిత 79శాతం ,బీ.ఎస్సీ విభాగంలో పి.విరీష ప్రథమ స్థానం 90శాతం ద్వితీయస్థానం.ఎం యమున 87శాతం ,తతీయ స్థానం కే.హారిక 85శాతం సాధించారు. ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, అందుకు కషి చేసిన ఉపాధ్యాయులను బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ విద్యా సంస్థల ఛైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి. బాల భాస్కరరావు, బి. నరేంద్రబాబు లు ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు,అకాడమిక్ ఇన్చార్జి డి.శ్రీనివాసులు ఉన్నారు



అవార్డులు అందుకుంటున్న డైరెక్టర్లు

స్కూల్‌కు ఎక్స్‌లెన్స్ అవార్డు ప్రదానం

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్: సద్గురు సిల్వర్ ఓక్స్ స్కూల్‌కు 2024- 25 విద్యా సంవత్సరానికి గానూ జాతీయ స్థాయిలో స్కూల్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డును పొందింది. బుధవారం సాయంత్రం న్యూ డిల్లీలో జరిగిన అవార్డ్ ప్రదానోత్సవంలో స్కూల్ డైరెక్టర్లు శ్రీ షణ్ముఖ ఆచారి, వెంకటాద్రి నాయుడు జాతీయ స్థాయి అవార్డ్‌ను అందుకున్నారు. జాతీయ స్థాయి లో స్కూల్స్ నాణ్యత పై ర్యాంకింగ్ ఇచ్చే "సెంటర్ ఫర్ స్కూల్ ర్యాంకింగ్స్ " మరియు "బ్రెయిన్ ఫీడ్ ఇండియా" సంస్థలు సం యుక్తంగా ప్రతి ఏడాది జాతీయ స్థాయిలో ఉత్తమ స్కూల్స్‌కు ఈ అవార్డును ప్రదానం చేస్తుంటాయి. ఈ ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్ నుంచి సద్గురు సిల్వర్ ఓక్స్ స్కూల్‌కు అవార్డు రావడం సంతోషంగా ఉందని ఆ స్కూల్ డైరెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు.

'ఇంటూరి' ఆధ్వర్యంలో టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-కందుకూరు : ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపిలో చేరికలు కొనసాగుతున్నాయి. కందుకూరు టిడిపి కార్యాలయంలో గురువారం వలేటివారిపాలెం మండలం అంకభూపాలపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బక్కమంతుల మాల్యాద్రి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చెంచు శ్రీనివాసులు, డీలరు పంది లక్ష్మీనారాయణ బూత్ కమిటీ నెంబరు బత్తుల సైదులు, ప్రగడ తిరుపాలు ప్రగడ అనంతయ్య, పంది మాల్యాద్రి ఆధ్వర్యంలో వడ్డేపాలెం గ్రామానికి చెందిన 32 కుటుంబాల వారు వైసిపిని వీడి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇంటూరి మాట్లాడుతూ, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారన్నారు. అభివద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారని అన్నారు. అందుకే పార్టీలో చేరికలు పెరిగాయన్నారు. పార్టీలోకి చేరిన వారికి తగిన గౌరవం ఉంటుందని ఆయన తెలిపారు.



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎంఎల్ఎ 'ఇంటూరి'

బొల్లినేని నర్సింగ్ విద్యార్థినికి స్వర్ణ పతకం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

బొల్లినేని నర్సింగ్ కాలేజీ విద్యార్థిని శ్రీమతి పాలవలస గోపీచందన ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం పరిధిలో ఎం.స్‌లో నర్సింగ్ విభాగంలో మొదటి స్థానాన్ని పొందిందని బొల్లినేని నర్సింగ్ కళాశాల సిఇఒ టి.గిరినాయుడు చెప్పారు. ఈనెల 9వ తేదీ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం 27, 28వ వార్షిక స్నాతకోత్సవ వేడుకలు విజయవాడ తుమ్మలపల్లి వారి క్షత్రియ కళాక్షేత్రంలో నిర్వహించారన్నారు. ఈ స్నాతకోత్సవ వేడుకలలో తమ విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనబరిచినందున శ్రీమతి, ప్రొఫెసర్ చదలవాడ శ్రీ లక్ష్మీ మెమోరియల్ గోల్డ్ మెడల్ ను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్, విశ్వవిద్యాలయ కులపతి డాక్టర్ ఓ పి.యాదవ ద్వారా స్వర్ణ పథకాన్ని స్వీకరించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేషనల్ హార్ట్ ఇన్స్టిట్యూట్ న్యూఢిల్లీ సిఇఒ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ వేమిరెడ్డి రాధిక రెడ్డి హాజరయ్యారన్నారు. ఈ సందర్భంగా బొల్లినేని కళాశాల యాజమాన్యం సిఇఒ టి .గిరి నాయుడు, ప్రిన్సిపల్ డాక్టర్ వి అశోక్, టి శివమాల, టీచింగ్ సిబ్బంది, విద్యార్థినికి అభినందనలు తెలిపారు. యూనివర్సిటీ పరిధిలో మొదటి స్థానాన్ని సాధించి తమ కళాశాల కు గర్వకారణంగా నిలిచిన గోపీచందన ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి విద్యార్థి అడుగులు వేయాలని విద్యార్థులకు సూచించారు.



స్వర్ణపతకం అందుకున్న విద్యార్థిని గోపి చందన


రేషన్‌ను అక్రమంగా తరలిస్తున్న దృశ్యం

రేషన్ అక్రమ తరలింపు

ప్రజాశక్తి-అల్లూరు

అల్లూరు మారుతి కాలనీకి చెందిన బ్రహ్మారెడ్డి అనే వ్యక్తి భారీ స్థాయిలో రేషన్ బియ్యం తన ఇంటిలో నిల్వ ఉంచి గురువారం రాత్రి ట్రాక్టర్లో లోడ్ చేస్తున్నారు. ఈ విషయం తెలిసి గమనించిన స్థానికులు పాత్రికేయులు అతడిని అడిగినప్పటికీ మీ ఇష్టం వచ్చినట్లు చేసుకోండి అని సమాధానం ఇచ్చాడు. ఈ విషయంపై ఓ పాత్రికేయుడు మండల్ రెవెన్యూ అధికారి డిప్యూటీ తహశీల్దార్‌కు ఫోన్ చేసి అడుగుగా రేషన్ బియ్యం తమకు సంబంధం లేదని, దానికి సంబంధించి మూడు మండలాలకి ఒక అధికారి ఉందన్నారు. ఆమెకు ఫోన్ చేసుకోండి అని నిర్లక్ష్య సమాధానం చెప్పారన్నారు. సమాచారం అందించిన పట్టించుకోని అధికారులు ఉన్నప్పుడు పేద ప్రజలకు ఎలాంటి న్యాయం జరగదని ప్రజలు వాపోతున్నారు. కనీసం పైస్థాయి నాయకులు, అధికారులు పట్టించుకొని ఇలాంటివి మళ్లీ జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

మండలానికో బయోరిసోర్స్ సెంటర్

ప్రజాశక్తి-కావలి

జిల్లాలోని ప్రతి మండలంలో ఒక బయోరిసోర్స్ సెంటర్ (జీవ వనరుల తయారీ కేంద్రం)ను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఎపి కమ్యూనిటీ నాచురల్ ఫార్మింగ్ సంస్థ (ప్రకృతి వ్యవసాయ సంస్థ) పని చేస్తున్నట్లు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజ్ కుమార్ తెలిపారు. గురువారం కావలి మండలం కొత్తపల్లి గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ వనరుల తయారీ కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, ప్రకృతి వనరుల తయారీపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఎం రాజ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని రైతులకు మరింత చేరువ చేయడానికి ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొత్తపల్లిలోని తయారీ కేంద్రంలో పల్నాడు, బాపట్ల, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలో ప్రకతి వ్యవసాయ రైతులకు జీవామృతాలు, కషాయాలు వంటి ప్రకృతి సిద్ధమైన వనరుల తయారీ గురించి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. తక్కువ పెట్టుబడితో ఆరోగ్య కరమైన పంటలు, అధిక ఆదాయాన్నిచ్చే ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై జిల్లాలో రైతులందరూ ఆసక్తి చూపేలా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 20బయో రిసోర్స్ సెంటర్లు ఉన్నాయని, త్వరలోనే ప్రతిమండలానికి ఒక సెంటర్‌ను నెలకొల్పేలా రైతులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సెంటర్ల ఏర్పాటుకు ప్రభుత్వ పరంగా అన్నివిధాల తోడ్పాటునందిస్తున్నట్లు తెలిపారు. ఈ సెంటర్ల ద్వారా ప్రకృతి వ్యవసాయానికి అవసరమయ్యే అన్ని రకాల జీవన ఎరువులు, కషాయాలను తక్కువ ధరకు అందించను న్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పశువుల ఎరువు, ఆకులు, కంపోస్ట్, వర్మీ కంపోస్ట్ లాంటి సహజ ఎరువులు మట్టి సారాన్ని పెంచుతాయని రైతులకు వివరించారు. బహుళ జాతి విత్తనాలు (పిఎండిఎస్) వినియోగం కూడా భవిష్యత్ తరాలకు మట్టిశక్తి కాపాడేందుకు తోడ్పడుతుందన్నారు. రైతులందరూ కూడా ప్రకృతి వ్యవసాయం వైపు ఆసక్తి చూపించాలని, ప్రభుత్వ పరంగా రైతులను ప్రోత్సహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం మునిరత్నం, మాస్టర్ ట్రైనర్ మాధవ రావు, రైతులు పాల్గొన్నారు.


జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజ్ కుమార్

ఆరోగ్యకేంద్రంలో విచారణ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎఎస్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్‌నర్స్‌గా పనిచేస్తున్న కె.లత అనే ఆమె అదే హాస్పిటల్లో స్టాఫ్‌నర్స్‌గా విధులు నిర్వహిస్తున్న తోట.లక్ష్మీ అను స్టాఫ్‌నర్స్ తనను క్యాస్ట్ పేరుతో తక్కువ చేసి, మాట్లాడుతుందని, గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. అదే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎఫ్ఎన్ఒగా పని చేస్తున్న దొరసా నమ్మ అను ఆమె తోట లక్ష్మీ తనను వేధిస్తుందని, అందువల్ల తాను సూసైడ్ అటెంప్ట్ చేశానని గ్రీవెన్స్‌లో విన్నవించింది. చివరిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్‌నర్స్‌గా పనిచేస్తున్న తోట. లక్ష్మి అను ఆమె దొరసానమ్మ అనే ఎఫ్ఎన్ఒ జాబ్ చేస్తూ, గూడూరులో నర్సింగ్ చదువుతుం దని గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చారు. ఈ మూడింటిపై స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విచారణ జరపడం జరిగిందని, డిప్యూటీ డిఎంహెచ్ఒ పి.బ్రిజిత విచారణ చేశారు. డాక్టర్లు సురేష్ బాబు, మంజులమ్మ, గోపీనాథ్, లక్ష్మీ నరసింహ స్వామి తదితర డాక్టర్ల సమక్షంలోనే విచారణ చేశారని, విచారణ నివేదికను నెల్లూరు డిఎం హెచ్ఒ అధికారికి అందజేస్తామని పత్రికా ముఖంగా తెలిపారు. ఇదే విషయంపై స్థానిక ప్రజలు నాయకులు మాట్లాడుతూ గత కొంత కాలం నుంచి, ఇక్కడ పని చేస్తున్న ఉద్యోగులు ఒకరిపైఒకరు గ్రీవెన్స్‌కు వెళ్లడాలు, వాటిపై విచారణకు జిల్లా నుంచి ఫైవ్‌మెన్ కమిటీలు, త్రీ మెన్ కమిటీలు ఏదేదో చేస్తూ, హాస్పిటల్లో ఏం జరుగుతుందో ఏమో అనే భయాందోళనలో ప్రజలను ఇబ్బంది పెట్టడం పరిపాటి అయిందన్నారు. ఇటీవల కాలంలో హాస్పిటల్ 24 గంటలు సేవలు అందుబాటులో ఉండాల్సి ఉంటే, కేవలం సాయంత్రం నాలుగు గంటల వరకే ఉండటము, ఇదేమిటని జిల్లా అధికారులకు సైతం ఫోన్ చేయగా, డిఎంహెచ్ఒ సమాధానం చెబుతూ స్టాఫ్ తక్కువగా ఉండటం వల్ల ఈ సమస్య అని చెప్పడం, ఇటీవల జరిగిన ఇన్సిడెంట్ వల్ల ఈ పరిస్థితి నెలకొందని, చెప్పడం పరిపాటిగా మారిందన్నారు. కావున ఈ విషయాన్ని దేవ దాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి, జిల్లా అధికారులు గమనించి ఈ హాస్పిటల్‌లో ఉద్యోగుల పనితీరు మెరుగుపరిచి, 24 గంటలు హాస్పిటల్లో సేవలను ప్రజలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు టిడిపి నేతలు సైతం వాపోతున్నారు.


మాట్లాడుతున్న డిప్యూటీ డిఎంహెచ్ఒ బ్రిజిత



ప్రోత్సాహక బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి-[illegible]

మండలంలోని చుంచులూరు ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయ రాలు ముక్కు ప్రమీల, వారి భర్త శ్రీనివాసులు జ్ఞాపకార్థం రూ.7వేలు, రూ.6వేలు, రూ.3వేలు వంతున నగదు ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. ఇదే కార్యక్రమంలో కంచి ఉపేంద్రనాథ్ జ్ఞాపకార్థం వారి సోదరి కంచి అరుణ గత సంవత్సరం ఆరు నుంచి పదవ తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.1000 వంతున నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి నిరంతరం పోటీతత్వాన్ని పెంచేందుకు దాతలు చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖాధికారి జొన్నా సత్యనారాయణ, ఉపాధ్యాయులు వెంకట రమణయ్య, పెంచలరావు, మల్లికార్జున స్వామి, బాలాజీ, తిరుపాలు, రవీంద్ర, రాజేంద్రకుమార్, శ్రీనివాసులు, సునీత, గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఎన్‌సిసి సర్టిఫికెట్లు ప్రదానం

ప్రజాశక్తి-కావలి

పాతూరు పురపాలక సంఘ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్‌సిసి కేడెట్లకు 'ఎ' సర్టిఫికెట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఎన్‌సిసి అధికారి షేక్ మస్తాన్ వలీ, హవల్దార్ లక్ష్మణ్ సింగ్ గురువారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని సుజాత మాట్లాడుతూ ఈ సంవత్సరం జనవరిలో పాఠశాలకు చెందిన ఎన్‌సిసి కేడెట్లు 33మంది ఎన్‌సిసి 'ఎ' సర్టిఫికెట్ పరీక్షకుహాజరు కాగా ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. ఎన్‌సిసి అధికారి మస్తాన్‌వలీ మాట్లాడుతూ ఎన్‌సిసి సర్టిఫికెట్ పొందిన వారికి ట్రిపుల్ ఐటి కళాశాలలో సీట్లు సంపాదించడానికి, ఉన్నత విద్య ఉద్యోగాలు పొందడానికి అవకాశాలుంటాయని తెలియజేశారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-కావలి

డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ, వెంగళరావునగర్ అర్బన్ హెల్త్ సెంటర్ల ఆధ్వర్యంలో బుధవారం బాల్య వివాహాలపై అవగాహన, తల్లీబిడ్డ ఆరోగ్య సంరక్షిణపై వైద్య శిబిరం నిర్వహించారు. పి.హెచ్.సి. వైద్యులు యం.మహేష్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, 18 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలిక, 21 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న బాలుడి పెళ్లిళ్లను చేయడం నేరమని, వాటి వల్ల నష్టాలను వివరించారు. బాల్యవివాహం చేసిన వారెవరైనా నేరస్థులే అని, ఎవ్వరూ కూడా బాల్య వివాహాలు ప్రోత్సహించవద్దన్నారు. అనంతరం గర్భిణులకు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించి, తమ పిల్లలను బాగా చదివించాలని, గర్భిణులు, బాలింతలు రక్తహీనతను అధిగమించాలన్నారు. తదుపరి డాక్టర్ రామ్ సెంటర్ వారు ఐరన్ పోలిక్సిరప్‌లు, కాల్షియం, విటమిన్స్ సిరప్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రసాద్, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



వ్యక్తిపై దాడి

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని వెంగళరావు నగర్‌లోని పీటర్ పాల్ స్ట్రీట్ లైన్లో నివాసం ఉంటున్న కుప్పాల వంశీ పైదావులూరి కొండయ్య, అక్కిలిగుంట ఏషయా మరో ఐదుమంది దాడిచేసారని బాధితుడు వంశీ తెలిపారు. గురువారం కావలి పట్టణంలోని తుఫాన్ నగర్ శ్రీవాణి స్కూల్ దగ్గర నుంచి బీరువాలు ఫ్యాక్టరీ మీదుగా తరుముకుంటూ కొట్టి చంపేస్తామని బెదిరించారని బాధితుడు వంశీ భయాందోళన వ్యక్తం చేశారు. వంశీకి గాయాలు కావడంతో కావలి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

పెన్నా పరివాహక ప్రజలు అప్రమత్తం

ప్రజాశక్తి-అనంతసాగరం

సోమశిల జలాశయంలో సెప్టెంబర్ 9వ తేదీకి 70 టిఎంసిలు నీరు చేరి ఉన్నదని, మరో రెండు రోజుల్లో పైతట్టు ప్రాంతంలో కురిసే వర్షాలకు 74టిఎంసిలు వస్తాయని ప్రాజెక్టు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలియజేస్తున్నారని తహశీల్దార్ తెలియజేశారు. జలాశయంలోకి పూర్తిగా నీరు వచ్చి చేరితే జలాశయం సామర్థ్యంను దృష్టిలో ఉంచుకొని పెన్నా నదిలోకి నీటిని విడుదల చేస్తామన్నారు. కనుక మండలంలోని పెన్నానది పరివాహక గ్రామాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిని విడుదల చేసే సమయంలో పెన్నా నదిపై రాకపోకలు చేయువారు అప్రమత్తంగా ఉండాలని, పశువులు పెన్నా నది ప్రాంతంలోకి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

సర్వేపల్లి టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

పొదలకూరు మండలం విరువూరుకు చెందిన వైసీపీ కీలక నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. నెల్లూరు వేదాయపాళెం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 38 కుటుంబాల వారిని ఆత్మీయ ఆహ్వానం పలికారు. టీడీపీలో చేరిన వారిలో విరువూరు మాజీ ఎంపిటిసిలు కొల్లి రాజారెడ్డి, నండూరి మల్లికార్జున రెడ్డి, రోసిరెడ్డి దయాకర్ రెడ్డి, పగడాల మధు, పిట్టు చిన్నపరెడ్డి, సూదలగుంటా సుబ్బారెడ్డి, నండూరి వెంకిరెడ్డి, బట్టంశెట్టి మురళి, చేజర్ల యానాదిరెడ్డి, సిద్ధం సింగయ్య, షేక్ హుస్సేన్ భాషా, కొప్పోలు బ్రహ్మయ్య, దువ్వూరు విజయబాబు, బోడెద్దుల కిష్టయ్య, బోడెద్దుల శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న వ్యవసాయ సిబ్బంది

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆరోగ్యకరమైన పంటల ఉత్పత్తి ప్రకృతి వ్యవసాయం ద్వారానే సాధ్యమని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రాజ్ కుమార్ తెలిపారు. గురువారం నాగులపాడు గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఎం రాజ్‌కుమార్ మాట్లాడుతూ [illegible] వ్యవసాయంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రైతులకు కొత్త దిశ చూపుతున్నాయన్నారు. ప్రకృతి సిద్ధంగా లభించే వనరులను వినియోగించుకోవడం ద్వారా కూరగాయలు, పండ్ల మొక్కలు, ఆకుకూరలు, వరి మొదలైన పంటలు ఆరోగ్యకరంగా పెరుగుతాయని, మట్టిసారం నిలకడగా ఉంటుందన్నారు. రసాయనాలు అధిక మోతాదులో వాడటం వల్ల ప్రకృతి కలుషితంతో పాటు భూసారం తగ్గి, ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని వివరించారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సహజంగా ఏర్పడే ఎరువులు, విత్తనాలు, కీటక నియంత్రణ పద్ధతులు రైతులకు తక్కువ ఖర్చుతో అధిక లాభాలు అందిస్తున్నాయన్నారు. పశువుల ఎరువు, ఆకులు, కంపోస్ట్, వర్మీ కంపోస్ట్ లాంటి సహజ ఎరువులు మట్టి సారాన్ని పెంచుతాయని రైతులకు వివరించారు. గుడ్లగూబలు, పక్షులు, చీమలు వంటి జీవుల కీటకాలను నియంత్రించడం ద్వారా రసాయన మందుల అవసరాన్ని తగ్గిస్తున్నాయన్నారు. బహుళ జాతి విత్తనాలు (పిఎండిఎస్) వినియోగం కూడా భవిష్యత్ తరాలకు మట్టిశక్తి కాపాడేందుకు తోడ్పడుతుందన్నారు. రైతులందరూ కూడా ప్రకృతి వ్యవసాయం వైపు ఆసక్తి చూపించాలని, ప్రభుత్వపరంగా రైతులను ప్రోత్సహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.కిషోర్ బాబు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ వి.ప్రత్యూష, మాస్టర్ ట్రైనర్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు సర్కిల్‌కు ద్వితీయ బహుమతి



ప్రజాశక్తి-[illegible] : టెన్నిస్, బాస్కెట్ బాల్ టోర్నమెంట్‌లో పోటీలు మండలం ఎలక్ట్రికల్ ఏఇ జడరాయర, కొండాపురం లైన్‌మెన్ శ్రీనివాసరెడ్డి టీంకు ద్వితీయ బహుమతిని సిపిడిసిఎల్ డైరెక్టర్ పి.పుల్లారెడ్డి చేతులమీదుగా బహుమతిని అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ల పరిధిలో గుంటూరులో సెప్టెంబర్ 9వ తేది నుండి 11వ తేదీ వరకు జరిగిన టెన్నిస్, బాస్కెట్ బాల్ టోర్నమెంట్ సింగిల్ కేటగిరిలో నెల్లూరు జిల్లా సర్కిల్ పరిధిలో వారికి ఈ బహుమతులు అందాయి.

రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని తూర్పువీధి టెంకాయ తోపు ప్రాంతాల్లో అసౌకర్యంగా ఉన్న ప్రాంతాల్లో నూతనంగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని తూర్పువీధి సిపిఎం శాఖ కార్యదర్శి పి.ఎస్దాని అన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని తూర్పువీధి టెంకాయతోపులోని పాత పోస్ట్‌ఆఫీస్ నుండి మదీనా మసీదు వరకు, పాత ప్రగతి స్కూల్ నుండి గాయత్రి స్కూల్ మదీనా మసీదు వరకు, ప్రగతి స్కూల్ నుండి గాయత్రి స్కూల్ మీదుగా మెప్మా సచివాలయం వరకు, అలమానాథ్ స్వామి గుడికి వెళ్లే రోడ్డు చాలా అధ్వానంగా గుంతల పడడంతో పాదాచారులు వాహనదారులకు ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. అలాగే వర్షం పడినప్పుడు తీవ్రమైన అసౌకర్యంగా ఉంటుందన్నారు. వీటిని పరిశీలించిన సిపిఎం తూర్పువీధి శాఖ సభ్యులు గురువారం ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కార్యదర్శి బి.[illegible] రాజు, తూర్పు వీధి సిపిఎం శాఖ కార్యదర్శి పి.ఎస్దాని కమిటీ సభ్యులు ఎస్‌డి సలాం, పి.ఖాజా రహమతుల్లా, షేక్ ఖాదర్‌బాషా, షేక్ లాసా, 18వ వార్డు కార్యదర్శి పి మస్తాన్, కమిటీ సభ్యులు ఆదిక్, స్థానికులు ఎస్‌డి హయత్ బాషా తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు



తెలుగు వారిని రక్షించడంలో మంత్రి లోకేష్ పాత్ర అపూర్వం

ప్రజాశక్తి-కావలి : నేపాల్‌లో జరుగుతున్న అల్లర్ల కారణంగా చిక్కుకు పోయిన తెలుగు ప్రజలను సురక్షితంగా స్వస్థలాలకు రప్పించడంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాత్ర అపూర్వమని కావలి ఎంఎల్‌ఏ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి కొనియాడారు. గురువారం ఎంఎల్‌ఏ మాట్లాడుతూ నేపాల్‌లో జరుగుతున్న మారణ హోమంలో తెలుగువారు ఉన్నారని తెలిసిన వెంటనే లోకేష్ ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా స్పందించి, అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని నేరుగా అమరావతిలోని సచివాలయం నుండి [illegible] వివరించారు. రియల్‌టైమ్ గవర్నెన్స్ సెంటర్‌ను వార్ రూమ్‌గా మార్చి సహాయక చర్యలను సమన్వయం చేసిన లోకేష్, బాధితులతో నేరుగా మాట్లాడి వారికి ధైర్యం చెప్పారని ఆయన తెలిపారు.



ప్రజలతో మెరుగైన సంబంధాలు కొనసాగించండి..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

విద్యుత్ సమస్యలు తెలుసుకునేందుకు రాత్రి పూట గ్రామాలలో తిరగాలని, ప్రజలతో మెరుగైన సంబంధాలు కొనసాగించాలని విద్యుత్ సిబ్బందికి సూచించిన విద్యుత్ శాఖ నెల్లూరు ఎస్ఇ వి..విజయన్ అన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని డివిజన్ విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఇ విజయన్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో మెరుగైన సేవలు అందించేందుకు అధికారులను ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ వారితో ఎప్పుడూ మంచి సంబంధాలు కొనసాగిస్తూ మెరుగైన సేవలు చేయాలని సూచించారు. ఆత్మకూరు విద్యుత్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భానునాయక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిన్నస్వామి నాయక్, కలిగిరి ఎడిఇ కృష్ణమోహన్, కార్యాలయ ఎఒ సుబ్బారావు డివిజన్లోని అన్ని మండలాలకు చెందిన ఎఇలు, ఎల్ఐలు ఇతర సిబ్బంది హాజరయ్యారు.



విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిటింగ్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9, 10వ తరగతి విద్యార్థులకు గురువారం ఇండస్ట్రియల్ విజిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు, ఎంఇఒ-1 సి హెచ్ అనంత లక్ష్మి ప్రారంభించారు. ఒకేషనల్ ట్రైనర్ గోర్లపాటి ఎజ్రా విద్యార్థులను బ్యూటీ పార్లర్‌కు తీసుకొని వెళ్లి అక్కడ ఉన్న ట్రేడింగ్, మేకప్ విషయాల గురించి విద్యార్థులకు మేకప్ ఆర్టిస్ట్ జ్యోతి వివరించారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ ఒకేషనల్ కోర్సు వల్ల విద్యార్థులు సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్, వారి కాళ్లపై వారు స్వశక్తిగా నిలబడటం వారు జీవితంలో ముందుకు సాగడానికి ఉపయోగ పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో వృత్తి విద్యా ఉపాధ్యాయులు ఎజ్రా, ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు షబీనా మేడమ్, విద్యార్థులు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మురళీకృష్ణారెడ్డి నియామకం



ప్రజాశక్తి-వరికుంటపాడు

వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉదయగిరి నియోజక వర్గం వరికుంటపాడు మండలం విరువూరు గ్రామానికి చెందిన ముడియాల మురళీకృష్ణా రెడ్డి స్టేట్ బిసి వింగ్ జాయింట్ సెక్రటరీగా నియమితులైనట్లు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి గురువారం ప్రకటన వెలువడింది. ఈ సందర్భంగా మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ఉదయగిరి వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. అంతేకాకుండా పార్టీ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

ఉద్యోగాలు భర్తీ చేయాలని నిరసన

ప్రజాశక్తి-ముత్తుకూరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ విద్యుత్ సంస్థ దామోదరం సంజీవయ్య ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రంలో గత పది సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న 350 ఉద్యోగాలను ఎందుకు భర్తీ చేయరని నేలటూరు గ్రామపంచాయతీ ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల నిర్వాసితులు ప్రాజెక్టు ఉన్నతాధికారులను ప్రశ్నించారు. గురువారం స్థానిక నిర్వాసితులు థర్మల్ కేంద్రాన్ని చుట్టుముట్టారు. ముత్తుకూరు, తోటపల్లి గూడూరు మండలాల నాయకులు, ప్రజలు వందలాది మంది థర్మల్ కేంద్రంలోకి దూసుకెళ్లారు. ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ జగన్నాథంతో సమావేశం అయ్యేందుకు తగిన కార్యాచరణ ప్రణాళికతో అజెండా రూపొందించుకొని ప్రాజెక్టు మెయిన్ గేటు వద్దకు వెళ్లగా ఎస్‌పిఎఫ్(స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ భద్రతా దళాలు) అడ్డు తగిలాయి. దీంతో ప్రాజెక్టు ఎస్‌పిఎఫ్ ఉన్నతాధికారి ఎపిఎం సుందర్‌తో నిర్వాసితులతో పాటు స్థానికులు వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రాజెక్టు లోపల అనుమతి లేదని స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ అడ్డు చెప్పడంతో స్థానిక సమస్యల పైన చర్చించుకునేందుకు ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్‌ను కలవడానికి వెళుతున్నామని నిర్వాసితులు చెప్పినప్పటికీ భద్రతా దళాలు ఒప్పుకోలేదు. ఒక్కసారిగా జనం దూసుకుని ప్రాజెక్ట్ పరిపాలన భవనం వద్దకు వెళ్లారు. ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ గదిలోకి వెళ్లేందుకు అనుమతి లేదంటూ సిబ్బంది అడ్డు చెప్పడంతో కార్యాలయం అద్దాలు గేటు వద్ద ఇరువురి మధ్య తోపులాట జరిగింది. ఈ తోపులాటలో ప్రాజెక్టు భద్రతా అధికారులు అతిగా ప్రవర్తన చేయడం వల్ల నిర్వాసితులు దూసుకెళ్లే ప్రయత్నం చేయడంతో గేటు అద్దాలు పగిలిపోయాయి..


స్థానికులతో మాట్లాడుతున్న జెన్‌కో అధికారులు

నిర్వాసితులతో సమావేశమైన ప్రాజెక్ట్ చీఫ్ ఇంజినీరు జగన్నాథం

స్థానికులు నివేదిక రూపంలో తీసుకొచ్చిన ప్రణాళిక అంశాలను చీఫ్ ఇంజినీరు దృష్టికి తీసుకొచ్చారు. నిర్వాసితులు అందజేసిన వినతి పత్రాన్ని పరిశీలించిన ప్రాజెక్టు చీఫ్ ఇంజినీరు అంశాల వారీగా చర్చించి సమాధానం చెప్పారు.

నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలి:సిపిఎం

ఎపి జెన్కో పరిధిలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని కృష్ణపట్నం పారిశ్రామిక క్లస్టర్ కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, క్లస్టర్ అధ్యక్షులు గడ్డం అంకయ్యలు డిమాండ్ చేశారు. పదేళ్ల క్రితం భూములిచ్చిన నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన పాలకులు మరిచిపోయారన్నారు. ఈఅంశంపై అనేకసార్లు ఆందోళన నిర్వహించామని అయినా ఎపి జెన్కో స్పందించలేదన్నారు. వెంటనే 350పోస్టులను భర్తీ చేసి స్థానికులకు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేశారు.

చలో కలెక్టరేట్ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-కావలి : విద్యారంగ సమస్యలు పరిష్కరించి, చీకటి జిఒలను రద్దు చేయాలని 12న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని గురువారం పిడిఎస్‌యు నాయకులు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సునీల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి, 14 నెలలు కావస్తున్నా విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోవడం దారుణమన్నారు. "యువగళం" పాదయాత్రలో లోకేష్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, సంక్షేమ హాస్టల్లో, గురుకుల పాఠశాలలో, సమస్యలు పరిష్కరించాలని, కలెక్టర్ ఆఫీస్ ఎదుట జరిగే ఆందోళన కార్యక్రమాన్ని విద్యార్థిని విద్యార్థులు జయప్రదం చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఫీజులు విడుదల చేయక పోవడం వల్ల పేద, మధ్య తరగతి సంబంధించిన విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారు. కొన్ని కాలేజీలు అయితే ఫీజులు కడితేనే కాలేజీకి రాండని, ఎగ్జామ్ ఫీజు సైతం కట్టించుకోవడం లేదన్నారు. కనక అలాంటి కాలేజీలపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కావలి ఇన్‌ఛార్జి శ్రావణ్ కుమార్, శ్రీను, హర్షిత్, వంశీ, లోకేష్ పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-సంగం:సంగం చెక్ పోస్ట్ సెంటర్ సమీపంలోని ఫారెస్ట్ఃలో చల్లా రాము అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. ఫారెస్ట్‌లో చెట్టుకు ఉరేసుకుని వేలాడుతూ ఉండటాన్ని స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి మృతదేహాన్ని పంచానామాకు తరలించారు. అనుమానా స్పదం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నీరు విడుదల

ప్రజాశక్తి-సంగం: పెన్నా బ్యారేజీ నుండి ఇరిగేషన్ అధికారులు దిగువకు నీరు విడుదల చేశారు. సోమశిల నుండి వస్తున్న 1850 క్యూసెక్కుల నీటితో పాటు ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు పెన్నా బ్యారేజీకి మరో 1500 క్యూసెక్కుల వర్షం నీరు చేరుతుండటంతో అధికారులు పెన్నా బ్యారేజి నుండి దిగువకు 2వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. నీటి విడుదల ఇంకా పెరిగే అవకాశం ఉన్నందున పెన్నా పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ సోమ్లా నాయక్, ఇరిగేషన్ ఎఇ వినయ్ సూచించారు. పశువులు మేపుకునే వారు మత్స్యకారులు పెన్నానదిలో దిగరాదని తెలిపారు.

ప్రజలను రక్షించడంలో ముందంజ

ప్రజాశక్తి-బిట్రగుంట: రాష్ట్ర ప్రజలను రక్షించడంలో తెలుగుదేశం పార్టీ ముందు ఉంటదని బోగోలు మండలం టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేపాల్‌లో చోటు చేసుకున్న విపత్కర పరిస్థితుల నుంచి తెలుగు ప్రజలను సురక్షితంగా రాష్ట్రానికి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-కలిగిరి

:ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన మండలంలోని ఎస్‌సి కాలనీలో గురువారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. ఎస్‌సి కాలనీకి చెందిన సితార మాధవి (38) కొంతకాలం నుంచి ఓవ్యక్తితో వివాహేతర సంబంధం కలిగి ఉంది. వ్యక్తి కుటుంబ సభ్యులు బుధవారం రాత్రి ఆమె ఇంటిపై దాడి చేసి మందలించడంతో గురువారం ఉదయం ఏడు గంటల ప్రాంతంలో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడింది. తల్లిదండ్రులు గమనించి స్థానిక ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ ఉమాశంకర్ ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపడుతున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

గీతాంజలి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి కోవూరు

:మండలం, గంగవరం గ్రామంలోని గీతాంజలి కళాశాలలో స్టారప్ జిస్ట్ ఐడియా చాలెంజ్ 2కే25 పోటీని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ శ్రవణ్ కుమార్ అడ్మిషన్ డీన్ ప్రొఫెసర్ కుమార్లు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తూ వ్యాపార స్ఫూర్తి పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ఇన్నోవేషన్ సెల్ నిర్వహించారు. ఇంజినీరింగ్ విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా సమాజంలోని సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలు అందించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారుప్రొఫెసర్ కిషోర్, ప్రొఫెనర్ పెంచలరెడ్డి, ప్రొఫెసర్ రజని, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

కమిషనర్ వైఖరి ఏమిటో..!

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

కాలువ పూడి తీత పనుల కోసం ఆక్రమణలు తొలగించాలని కమిషనర్ బాలకృష్ణ బాంబే రోడ్ లోని వ్యాపారస్తులకు తెలియజేసి ఇంతవరకు పట్టించుకోలేదని ఆయన వైఖరి అర్థం కావడం లేదని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గురునాథం అన్నారు.స్థానిక సిపిఎం కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజుల ముందు బాంబే రోడ్డు కు ఇరువైపుల కాలువతీత పనుల కోసం ఆక్రమణలు 9వ తేదీ లోపల తొలగించాలని పత్రికల ద్వారా వ్యాపారస్తులకు కమిషనర్ తెలియజేశారు. బాంబే రోడ్డు ఇరువైపులా వ్యాపారస్తులు 7వ



మాట్లాడుతున్న ముత్యాల గురునాథం

తేదీ నుండి స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమ దుకాణాల ముందున్న ఆక్రమణలను తొలగించడం ప్రారంభించారు.9వ తేదీ ఇటువంటి పనులను ప్రారంభించకపోగా ఆరోజు నగర పంచాయతీలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో మరో 2 రోజులు గడువు ఇస్తున్నట్లు కమిషనర్ వ్యాపారస్తులకు తెలియజేశారు.స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గడువుకు రెండు రోజులు ముందుగా ఎండను సైతం లెక్కచేయకుండా ఆక్రమణలు తొలగించిన వ్యాపారస్తులు ఇంతవరకు కమిషనర్ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఏం చేయాలో అర్థం కాక అయోమయ స్థితిలో ఉన్నారన్నారు. అభివృద్ధి పేరిట వ్యాపార స్తులను పలు మార్లు ఇబ్బందులకు గురి చేయడం సరికాదని నగర పంచాయతీ అధికారులపై ఆయన మండిపడ్డారు.పట్టణంలో మలిదేవి కాలువలో కలిసే విధంగా చెన్నూర్ రోడ్డు మీదుగా సెంట్రల్ సైడ్ కాలువను నిర్మిస్తే కొంతమేర సమస్యను పరిష్కరించవచ్చు అన్నారు . చీటికిమాటికి కాలువ పూడిక తీత పనుల పేరిట కోట్ల రూపాయలు ప్రభుత్వ ధనాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు . స్థానిక శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చొరవ తీసుకొని బాంబే హైవే రోడ్డు ఇరువైపులా ఉన్న వ్యాపారస్తులకు న్యాయం జరిగే విధంగా శాశ్వత పరిష్కారం చేయాలని సిపిఎం తరపున కోరారు.

కాకాణిపై ఎంఎల్ఎ సోమిరెడ్డి సెటైర్లు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ప్రజాధనాన్ని దోచుకోలేదు కాబట్టి గాలి కొడితే ఎగిరిపోయేలా సన్నగా ఉంటా..తమరు అడ్డంగా దోచుకున్నారు కాబట్టేనా శరీరంలో ఎక్కడ పడితే అక్కడ కండలు పెరి గి బెరియాట్రిక్ (కొవ్వు) ఆపరేషన్ చేయించుకున్నారా అంటూ సర్వేపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై సెటైర్లు వేశారు. గురువారం మండలంలోని ఈదూరు పంచాయతీలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే చంద్రమోహన్ రెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు రా పర్ల మల్లిఖార్జున



మాట్లాడుతున్న ఎంఎల్ఎ సోమిరెడ్డి

ప్రసాద్ చౌదరి (బాబు నాయుడు) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సోమిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కాకాణి తన గురించి వ్యక్తిగతంగా చేసిన విమ ర్శలను సెటైర్లతో తిప్పి కొట్టారు. విమర్శలు చేయాల్సి వస్తే హుందాగా ఉండాలి గానీ, వ్యక్తిగత విమర్శలు చేస్తూ నోటికి ఎంత వస్తే అంత మాట్లాడి వ్యక్తిగత ప్రతిష్టతను దిగజార్చుకోకూడదని కాకాణిని ఉద్దేశించి చంద్రమోహన్ రెడ్డి ఘాటు విమర్శలు సంధించారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజా ధనాన్ని అడ్డంగా దోచుకోవడం మినహా రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం ఎక్కడ జరిగిందని విమర్శించారు. ఆర్థిక పరిస్థితులు ఉన్నప్పటికీ తమ ప్రభుత్వం సమాజం లోని అన్ని వర్గాల సంక్షే మం, అభివృద్ధికి కట్టు బడి ఉందని పేర్కొ న్నారు. తమ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు దిగ్విజయంగా అమలు చేస్తోందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం సిఎం చంద్రబాబు నా యుడుకు రెండు కళు అని చెప్పారు. కార్యక్రమంలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మద్దతు ధరలేక రైతన్న విల విల..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం :ఆరుగాలాలు శ్రమించి ధాన్యాన్ని పండించిన రైతన్నలకు గిట్టుబాటు ధర లేక వారి ఆశలు నిరాశలయ్యాయని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గురునాథం అన్నారు.స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పి ఇంతవరకు పట్టించుకోలేదని మండిపడ్డారు. అకాల వర్షం రావడంతో రైతన్నలు దిగ్భ్రాంతిలో ఉన్నారని దళారులు ధాన్యం కొనుగోలు మరింత తక్కువ రేటుకు అడిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఉంటే రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర ఉండేదన్నారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కొడవలూరులో సమావేశంలో కలెక్టర్ తో మాట్లాడి తప్పక కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సింది కలెక్టర్ కాదు తమ ప్రభుత్వం మేనని ఆయన విమర్శించారు. దేశానికి రైతు వెన్నుముక అటువంటి వారిని వారి కుటుంబాలను ఏడిపిస్తే ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. ఈ నెలాఖరు వరకు పంటను కోస్తూ ఉంటారు ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

బ్యాంక్ రుణాలు సద్వినియోగం చేసుకోవాలి.

ప్రజాశక్తి-కోవూరు:బ్యాంకుల ద్వారా పొదుపు గ్రూపు మహిళలు తీసుకున్న రుణాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని స్వయం సమృద్ధి సాధించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ మురళీనాయక్ తెలిపారు. కోవూరులోని కేవీఎస్ కళ్యాణ మండపంలో గురువారం జరిగిన గ్రామస్థాయి జన సురక్షా కార్యక్రమంలో భాగంగా 15 పొదుపు గ్రూపులకు 3 కోట్ల మేర రుణాల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బ్యాంకుల ద్వారా గ్రూపులోని ప్రతి మహిళకు 2 లక్షల మేర రుణాలు అందుతున్నాయని, అవసరమైన వారికి స్త్రీ శక్తి ద్వారా మరో 2 లక్షలు వారి ఉపాధిని మరింత పెంచుకునేందుకు అందజేయడం జరుగుతుందన్నారు. దీనిని దష్టిలో పెట్టుకుని మహిళలు లక్షాధికారులు కావాలనే ప్రభుత్వ ఆశయానికి వారు కూడా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఎఫ్ఐ మేనేజర్ పి. మల్లికార్జున బాబు, ఎస్బిఐ ఏసీబీ మేనేజర్ బాలకష్ణ, ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ మేనేజర్ రాఘవేంద్ర, ఎస్బిఐ తిరుపతి ఏవో డీజీఎం దినేష్, కోవూరు సంఘమిత్ర ఏపీఎం సుబ్బరాజు, సీసీలు రాజశేఖర్, రాము, మురళి, శోభ, తదితరులు ఉన్నారు.

సకాలంలో పన్నులు చెల్లించాలి

ప్రజాశక్తి-కోవూరు: మండలం కోవూరు, ఇనమడుగు, పడుగుపాడు పంచాయతీలకు సంబంధించి మొత్తం 192 మంది గ్రామాలకు సంబంధించి ప్రజలు పంచాయతీకి చెల్లించాల్సిన ఇంటిన్నులు, కుళాయి పన్నులు చెల్లించకపోవడంతో వారిపై కోర్టులో దావా దాఖలు చేయడం జరిగిందని డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాసులు అన్నారు. ఈ మేరకు గురువారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కోవూరు పంచాయతీకి సంబంధించి 169 మందికి గానూ 36,76,170 రూపాయలు వడుగుపాడు పంచాయతీకి సంబంధించి 19 మందికిగానూ 3,09,322 రూపాయలు, ఇనమడుగు పంచాయతీకి సంబంధించి నలుగురు చాలాకాలంగా బకాయిలు చెల్లించకుండా ఉన్నారని, వారికి సంబంధించి 46,772 రూపాయలు మొత్తం 40 లక్షల మేరకు కోర్టులో దావా దాఖలు చేయడం జరిగిందని, వీరిలో ఇప్పటికే కొంతమంది పంచాయతీకి వచ్చి ఇంటి పన్నులు, కుళాయి పన్నులు చెల్లించారని, మిగిలిన వారు కూడా శుక్రవారం అనగా ఈ నెల 12వ తేది లోగా సంబంధిత పంచాయతీలో చెల్లించి తగు రసీదు పొందాలన్నారు. శనివారం జరిగే లోక్ అదాలత్కు హాజరై బకాయిలు చెల్లించాల్సి ఉంటుందన్నారు.



ఉండవల్లి శ్రీదేవినీ కలిసిన ఎంపిటిసి

ప్రజాశక్తి-దుత్తలూరు:రాష్ట్రం మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవిని ఆమె ఆఫీస్‌లో కొత్తపేట ఎంపిటిసి తాళ్లూరి దయానందం మర్యాదపూర్వకంగా కలిశారు. మాదిగ సమాజ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, వెనుకబడిన వర్గాల పురోగతి కోసం చేపడుతున్న చర్యలపై ఇరువురూ విస్తృతంగా చర్చించారు. అనంతరం తాళ్లూరి దయానందం మాట్లాడుతూ సమాజానికి విద్య, ఉపాధి, ఆర్థిక పరంగా మరింత ప్రోత్సాహం అవసరమని, ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలు, శిక్షణా కార్యక్రమాలు మరింత బలంగా అమలు చేయలని ఆమెకు సూచించారు. ప్రత్యేకంగా యువతకు నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తేనే సమాజం నిజమైన అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని అభిప్రాయపడ్డారు. ఎంపిటిసి తాళ్లూరి దయానందం, చైర్మన్ ఉండవల్లి శ్రీదేవికి పుష్పగుచ్ఛం వెంకటేశ్వర స్వామి చిన్ని బహుమతిని అందించి సన్మానించారు.

గంథమహోత్సవ ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఖాజానాయబ్ రసూల్ దర్గా 252వ గంథమహోత్సవం 18వ తేదీన నిర్వహించనుండగా ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావని ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నాలుగు రోజులపాటు జరిగే గంథ మహోత్సవ వేడుకలకు భక్తులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు కొరకు అధికారులతో ఆర్‌డిఒ బి.పావని చర్చించారు. గంథ మహోత్సవ కార్యక్రమానికి దేశ నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా రవాణా సౌకర్యము, పోలీసు బందోబస్తు రక్షణ, త్రాగునీటి వసతులు, పారిశుధ్య పనులు ఇతర అన్నిశాఖలకు సంబంధించి ఏర్పాట్లు సవ్యంగా, నిర్వహించేలా సూచనలు చేశారు.

శాంతిభద్రతలు పరిరక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు:జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు కృషి చేస్తున్నాము. ఎస్‌పి కృష్ణకాంత్ ఆదేశాలు, అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్ సౌజన్య సూచనలతో పోలీస్ యంత్రాంగం జిల్లాలోని పలుగ్రామాలల్లో ప్రజలతో సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యలు, ఆస్థి నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాల గురించి, గాంజా, ఇసుక అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి, మహిళలు , బాలబాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

పాతపెన్షన్ అమలు చేయాలి

నెల్లూరు :సిపిఎస్ విధానం లోకి బలవంతంగా నెట్టబడిన 2003 ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం మెమో 57 ననుసరించి పాత పెన్షన్ అమలు పరచాలని 2003 ఉపాధ్యాయుల ఫోరం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఆర్‌డిఒ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కన్వీనర్లు మాస ప్రసాద్,జి భాస్కర్ మాట్లాడారు. .చంద్రశేఖర్, శ్రీకాంత్, వెంగయ్య, ఇందిర, ఫ్యాప్టో సంఘాల బాధ్యులు మాస ప్రసాద్, చలపతి శర్మ,,హజరత్, దశరథ రాములు పిచ్చిబాబు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :ఉపాధ్యాయుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, ఉపాధ్యాయులకు రావలసిన డిఎ బకాయిలు విడుదల చేయాలని ఐ.ఆర్. ను ప్రకటించాలని బి టి ఏ జిల్లా అధ్యక్షులు మణి సుబ్బు పేర్కొన్నారు. గురువారం రూరల్ మండలం కషి నగర్, మాదరాజు గూడూరు, కనుపర్తి పాడు, పెనబర్తి క్లస్టర్ పరిధి లోని పాఠ శాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిం చారు.ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మణి సుబ్బు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్ మాట్లాడారు.